# లోకం పోకడ

★

★ రచన: పగడాల పద్మజ ★



వాసన్నయ్య ఇంకా రావడం లేదు పిన్ని, 'నాకు జ్యోతక్కకు అన్నం పెట్టు' అంటు ఎదురుచూసిచూసి విసిగిపోయిన సుమలత మీనాక్షిని అడిగింది. 'పెడతాను రండి' అంటు వంట గదివైపు వెళ్ళింది.

'పోస్టు'......! అని కేక విన్పించినది. అబ్బా! ఈ ఊరులో 'పోస్టుకు' వేళాపాళా లేదు అంటు విసుక్కుంది. పరిగెత్తుకుంటు తను వెళ్ళి క్షణంలో మిలమిల మెరిసె కళ్ళతో జ్యోతి దగ్గరకు వచ్చింది సుమలత. అక్కా......! ఈ ఉత్తరం 'పార్థు బావ రాశాడు' నీకు, అంటు కొంటెగ జ్యోతివైపు చూసి నవ్వింది. మంచంలో పడుకున్నదల్లా లేచి సుమ చేతిలోని ఇన్‌లాండు కవరు లాక్కుంది. 'అంత తొందరైతే ఎలా గమ్మాయి?' పోవే...కొంటె పిల్లా రేపు నీకు పెళ్ళి అయితే తెలుస్తుంది అంటు సుమ నెత్తిన ఒకటి మొట్టింది. ఆ లెటర్ చదువుతుంటె పచ్చటి బుగ్గలు నిగనిగలాడినది. ముక్కుకీస ఎర్రబడింది. పెదవులపై మధురమైన చిరుమందహాసం కదిలింది. ఒసేయి సుమా! వడ్డించమని చెప్పి మళ్ళా కబుర్లలోపడ్డావుటే?

చెంగున వంట గదివైపు పరిగెత్తింది సుమలత. పిన్ని...పిన్ని...మరే...మరే... పార్థు బావ లెటర్ రాశాడే అంది. 'ఏం రాశాడు?' అంది. 'నాకేం తెలుసు?' వచ్చిందిగా దాన్ని అడుగు అంటు పీట లాక్కొని కూర్చుంది.

'ఏం లేదమ్మా! వెళ్ళి 15 రోజులయింది. ఇంకా రావాలన్పించడం లేదా అంటు రాశారు. పాపం బావకి హోటల్ తిండి పడటం లేదటమ్మా, కష్టంగా ఉందిట. గోపికి పరీక్ష పీజు కట్టాలట డబ్బు పంపించాడట బావ అత్తయ్యకి. ఎంత పంపించా డేమిటి? 200 రూపాయలు పంపాడట బావ. అసలు మీ ఆయనికి ఎంతొస్తుంది జ్యోతి? 500 రూ॥ జీతం వస్తుందా దానిలో అత్తయ్యావాళ్ళకి 200 రూ। ప్రతినెల పంపించాలా, మిగతా మూడు వందల్లో ఎలా సర్థుకోవాలో అర్థం గాదమ్మా, ప్రతిదానికి ఇబ్బందిపడాల్సిందే. ఏమిటో అసలు పెళ్ళి చేసుకుంటే సుఖం పోతుంది అనేదానివి. దాని అర్థం ఇప్పుడు తెలుస్తుంది అంటు కెలుకుతు కూర్చుండి.

అంత ఆస్తి పెట్టుకొని కొడుకు జీతం రాళ్ళ కోసం చేయి జాచటం దేనికి? అయినా నాకు తెలియకడుగుతాను, కొత్తగా కాపురం పెట్టిన వాళ్ళు ఎదో ఒక వస్తువు కొనుక్కోకపోతే ఎట్లాగే? ప్రతిదానికి ఇబ్బందిపడరు. పడు

కోవడానికి కనీసం మంచం అయినా ఉందా? మంచానికి ఏం తొందర కాని, కనీసం బావ ఫ్రెండ్సు ఇంటికి వస్తే కూర్చోవటానికి కుర్చీ లయినా ఉన్నాయా? అంటే అది లేదు.

అయినా మీ అత్తకి అదేం ఆశ? ఎప్పుడూ డబ్బు...డబ్బు...అని సునగుతూనే ఉంటుంది. మొన్నటికి మొన్న సినిమాకు వచ్చిందా? అబ్బా ఎంత లేసి దర్జాలని? మనంబోటి వాళ్ళకు తగదనుకో పోనియి లేవే...!

ఎందుకో పోనీయటం? అంతమాత్రం బుద్ధి ఉండక్కర్లె మీ అత్తకి. కొత్త సంసారం, కొత్త స్థలం, ఏ ఖర్చులు ఎట్లా ఉంటాయో ఆ మాత్రం అర్థంచేసుకోకుండా డబ్బు పంపించు, డబ్బు పంపించు అంటే ఎట్లా పంపిస్తారు? మీనాక్షి మాటలు వింటున్న సుమలత నోరు వెల్లబెట్టింది. మాట్లాడేది పిన్నినా? కాదా? అన్నట్లు చూసింది సంశయంతో. నిన్న కాక మొన్నకదు? అన్నయ్యకి తనచేత డబ్బు పంపించమని రాయించింది? మరి అన్నయ్యకి అక్కయ్యకి ఒక్కసారి అయ్యాయిగా పెళ్ళిళ్ళు. పాపం అన్నయ్యకి ఇంకా బావకంటే 150 రూ॥ తక్కువేగా జీతం, మరి వాళ్ళకు ఇబ్బందికాదు? అమాయకంగా అప్పుడప్పుడే లోకం పోకడ తెలుసుకుంటున్న సుమలతకి పిన్ని విచిత్రమైన మనిషి అనిపించింది. ఏమిటి సుమా అన్నం కెలుతు కూర్చున్నావు. తొందరగా అన్నం తిను లైటవుతుంది సినిమాకు అంటు హెచ్చరించింది.

★ ★ ★

సుమలత చేతిలోని ఉత్తరం వంకచూస్తు ఎక్కడనుంచీ అంది మీనాక్షి. పెద్దన్నయ్య రాశాడు పిన్ని అంటు విప్పి పెద్దగ చదివి వినిపించింది. మీనాక్షి మొహంలో రంగులు త్వరత్వరగా మారిపోతున్నాయి. అందుకే అన్నారు కాబోలు పెద్దలు, 'పెళ్ళిఅయ్యాక పెళ్ళాం బెల్లం! తల్లి—చెల్లె అల్లం' అని. ఏం మనుషులో ఏం పాడో! మూాన్నెల్లనుంచి ఒక్క నయాపైసా పంపిస్తాలేదు. ఏదో పాతికో పంపిస్తె దేనికో ఒకదానికి అవసరంవచ్చేది కదా?

ఇన్నాళ్ళు పెంచి విద్యాబుద్ధులు నేర్పించి కంటికి రెప్పలా కాపాడితే పెళ్ళాం ఎదో కొన మంటె కొంటాడా? కనీసం ఎదిగె తమ్ము

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు
ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
★
గర్భపోషణకు, సుఖ ప్రసవమునకు
గర్భ రక్షక
★
వేవిళ్ళకు, మలబద్ధకమునకు
మాదీఫలరసాయనం
★
ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి
సౌభాగ్యశొంఠి
★
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు-600 014.
ఏజెంట్లు :—
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)
విజయవాడ.

డున్నాడు వాడి చదువు ఎట్లా సాగుతుంది అనుకున్నాడా వాడు (ఆ సమయంలో మీనాక్షి తన భర్త 800 రూ॥ జీతగాడని మర్చిపోయింది) సోఫాసెట్టు కొన్నాడట. కొనడు మరి... అంత పెద్ద పెద్ద పోకడాలకు పోకపోతేనేం? అలా...అలా...చిలికి, చిలికి గాలి వానగా సాగిపోతునే ఉంది. వాగ్ధోరిణి.

సుమలత చిత్రంగ కళ్ళు విశాలంచేసి చూసింది. మాట్లాడేది పిన్నినా కాదా? అన్న సంశయంతో అత్తయ్యమీద (జ్యోతి అత్తగారి మీద) అంతగా ఆరోజు విరుచుకుపడిన పిన్నినా కాదా? అనుకుంది. అప్పుడప్పుడే 'లోకం తీరు' తెలుసుకుంటున్న సుమలత కంటికి విచిత్రంగా కన్పించింది మీనాక్షి.






ఆ వూరికి క్రొత్తగా వచ్చిన ఒక ఆసామి ఎదురుగా వస్తున్న మనిషిని ఆపి:—

ఏమండీ! అడ్వొకేట్ రంగనాధ రావుగారిల్లెక్కడ వుందండీ?

'రంగనాధ రావుగారిల్లా? అది ఆంజనేయ స్వామి గుడి ప్రక్కనుంది, వెళ్ళండి.

ఆలాగా! మరి ఆంజనేయస్వామి గుడి ఎక్కడుంది?

'అరె అది తెలియదా? అది అడ్వకేట్ రంగనాధ రావుగారి ఇల్లు ప్రక్కనుంది, 'వెళ్ళండి'

—ఎ. ఎం. అయోధ్యా రెడ్డి, మిట్టపల్లి.

★ ★ ★

మాస్టరు :—'నేనే మేనేజరునవుతే' అన్న విషయముగూర్చి వ్యాసము వ్రాయండి.

మీరు కొనే సరకు...
మంచిదైతే అసంతృప్తికే తావులేదు.
మీ శరీరానికి మరింత అందము నిచ్చేది.
- టెలివిజన్ బనియన్లు -
అన్ని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.
: తయారించువారు :
Fair deal ఫేర్‌డీల్ నిట్టర్సు
తిరుపూరు-638602.
